క్లుప్తంగా

నేడు కుట్టుమిషన్ల పంపిణీ

మక్తల్: నియోజకవర్గ కేంద్రంలో నిరుపేద మహిళలకు ఉచితంగా కుట్టుమిషన్ల పంపిణీ చేయనున్నట్లు బీకేఆర్ ఫౌండేషన్ చైర్మన్ బాల కృష్ణారెడ్డి బుధవారం తెలిపారు. స్థానిక ద్వారాక ఫంక్షన్‌హాల్‌లో గురువారం పంపిణీ కార్యక్రమం ఉంటుందన్నారు. అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

సీఐకి సన్మానం

కృష్ణా: మండలంలోని వివిధ పత్రికల్లో పనిచేస్తున్న జర్నలిస్టులు బుధవారం సీఐ రాంలాల్‌ను ఆయన కార్యాలయంలో కలిసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ.. విలేకరులు ప్రజలకు, అధికారులకు వారధిగా ఉంటూ సమస్యల పరిష్కారానికి తోడ్పాటును అందించాలని కోరారు. అదేవిధంగా విలేకరుల సంఘం అధ్యక్షుడు కతలప్ప మాట్లాడుతూ.. మండలంలో జరిగిన క్రైమ్‌వివరాలను పోలీస్‌సిబ్బంది సకాలంలో తమకు సమాచారాన్ని అందించి సహకరించాలని కోరారు. కార్యక్రమంలో గౌరవ అధ్యక్షుడు గురుప్రసాద్, ప్రధాన కార్యదర్శి అశోక్‌గౌడ్, జిల్లా కార్యదర్శి జీవన్, ఉపాధ్యక్షుడు నర్సింహులు, సభ్యులు సంతోష్, రమేష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

రైతుసంఘం కమిటీ ఎన్నిక



కృష్ణా: మండలంలోని మురహర్‌దొడ్డిలో బుధవారం రైతుసంఘం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మండల గౌరవ అధ్యక్షుడు నాగేశ్వర్‌రావు మాట్లాడుతూ.. గ్రామంలోని రైతుల సమస్యలను ఎప్పటికప్పుడు తమ దృష్టికి తీసుకొస్తే వాటి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. అనంతరం గ్రామ అధ్యక్షుడిగా బర్కల్ దేవప్ప, ఉపాధ్యక్షుడిగా హన్మంతు, ప్రధాన కార్యదర్శిగా జంబయ్య, కో–శాధికారిగా జిందప్ప, కార్యదర్శిగా మహదేవ్‌లను ఎన్నుకున్నారు. అనంతరం వారిని కండువాలతో సన్మానించారు. కార్యక్రమంలో సర్పంచ్ దేవేంద్రప్ప, నాయకులు రాకేష్, తిమ్మప్ప పాల్గొన్నారు.

బీజేపీ అధికార ప్రతినిధిగా నర్సన్‌గౌడ్



మరికల్: బీజేపీ జిల్లా అధికార ప్రతినిధిగా మండలానికి చెందిన కె. నర్సన్‌గౌడ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు జిల్లా అధ్యక్షుడు పగుడాకుల శ్రీనివాసులు బుధవారం విలేకరులకు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉమ్మడి జిల్లాపార్లమెంట్ ఇంచార్జిగా పని చేసినా ఆయన సేవలను వినియోగించుకోవడం కోసం అధికార ప్రతినిధిగా బాధ్యతలను అప్పగించారన్నారు. నర్సన్‌గౌడ్ మాట్లాడుతూ.. పార్టీ తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ముచేయకుండా మరింత కృషిచేస్తామని తెలిపారు.

అఖండహరినామ సంకీర్తనకు ధన్వాడ భజన సంఘం

ధన్వాడ: ఈ నెల 4న యాదాద్రిలో నిర్వహిస్తున్న అఖండ హరినామ సంకీర్తనకు భజన మండలానికి ప్రత్యేక ఆహ్వానం అందినట్లు అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ఇందులో భజన మండలి తరుపున యాదాద్రి లక్ష్మీనర్సింహస్వామి దేవస్థానంలో మొదటి భజన బృందాలుగా పాల్గొననున్నట్లు ఆయన తెలిపారు. ఇందులో నారాయణ, నర్సింహులు, నర్సింహులు, నవీన్, లక్ష్మణ్, కృష్ణయ్య, రామాంజనేయులు, వెంకట్‌రెడ్డి, ఆనంద్, వెంకటయ్య తదితరులు ఉన్నారు.

విద్యార్థులకు సన్మానం



మక్తల్: సిద్దిపేట జిల్లాలోని 6న జరిగే 5కే, 10కే, 21కే, రన్నింగ్ పోటీలకు మండలానికి చెందిన విద్యార్థులు ఎంపిక కావడంతో జిల్లాకాంగ్రెస్ అధ్యక్షుడు వాకిటి శ్రీహరి బుధవారం శాలువాతో సన్మానం చేశారు. క్రీడాకారులను ఉన్నతస్థాయికి ఎదగాలని కోరారు. కార్యక్రమంలో కట్టసురేష్, రవికుమార్ పాల్గొన్నారు.

డీఎంహెచ్‌ఓకు వినతి

నారాయణపేట రూరల్: వర్షాకాల సీజన్‌తో పాటు విద్యార్థులకు సోకుతున్న కంటికలక నివారణకు విద్యాసంస్థల్లో వైద్యశిబిరాలు ఏర్పాటుచేయాలని పీడీఎస్‌యూ నాయకులు బుధవారం డీఎంహెచ్‌ఓ రాంమనోహర్‌రావుకు వినతిపత్రం అందజేశారు. పాఠశాలలు, హాస్టళ్లలో అవగాహన సదస్సులు నిర్వహించాలని, విద్యార్థులను చైతన్యపర్చాలన్నారు. అపరిశుభ్రతతో కలిగేనష్టాలు, వ్యాధిసోకే విధానం వివరించాలన్నారు. కార్యక్రమంలో సాయికుమార్, అజయ్, సంధ్య, హన్మంతు, వెంకటేష్, చంద్రశేఖర్, రఘు, అనిల్ పాల్గొన్నారు.

కొనసాగుతున్న దీక్షలు

నారాయణపేట రూరల్ : మండలంలోని కోటకొండలో 85వ రోజు నిరసన దీక్షలు కొనసాగాయి. బుధవారం బీజేపీ నాయకులు కెంచె శ్రీనివాస్ దీక్షలో పాల్గొని మాట్లాడారు..కోటకొండ గ్రామస్తులు మండలం చేయాలని ప్రతిపాదనలు పంపినా తెలంగాణ ప్రభుత్వం తిరస్కరించిందని విమర్శించారు. ఇటీవల వరుసగా ఎన్నో అనవరమైన గ్రామాలను మండలాలుగా చేసిన కేసీఆర్ కేవలం రాజకీయ లబ్ధి కోసమే కోటకొండపై వివక్ష చూయిస్తున్నారని వాపోయారు. కాశన్న, యాదప్ప, చెన్నప్ప, సలీం, యాదగిరి పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

- ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి



భవన నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి

కృష్ణా: గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని ఖాన్‌దొడ్డిలో పంచాయతీ నూతన భవననిర్మాణానికి భూమిపూజ చేసి పనులు ప్రారంభించారు. ప్రధానంగా గ్రామాల్లో అవసరమయ్యే సౌకర్యాలను ఇప్పటికే పూర్తిచేసినట్లు తెలిపారు. అన్నిగ్రామాల్లో మిషన్‌భగీరథ నీటితోపాటు అంతర్గత రహదారులకు సీసీ రోడ్లు, డ్రైయినేజీ నిర్మాణ పనులు పూర్తిచేశామన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ నూకలి తిప్పయ్య, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు విజ్ఞప్పగౌడ, శేఖర్‌రెడ్డి, శివప్ప, మోనేష్, ఎల్లారెడ్డి పాల్గొన్నారు.

నర్వ: ప్రభుత్వం గొల్లకురుమల సంక్షేమానికి కృషిచేస్తుందని ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి అన్నారు. బుధవారం మండలపరిషత్ ఆవరణలో ఏర్పాటుచేసిన గొర్రెల పంపిణీలో ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు.. అన్నికులాల అభివృద్ధికి సంక్షేమ పథకాలను అందిస్తున్న సీఎం కేసీఆర్‌కు రుణపడి ఉండాలన్నారు. గొర్రెల యూనిట్లను స్వీకరించిన గొల్లకురుమలు ఆర్థికాభివృద్ధి సాధించాలని కోరారు. అనంతరం సంఘం సభ్యులు ఎమ్మెల్యేను గొర్రెపిల్ల, గొంగడితో సన్మానించారు. కార్యక్రమంలో జిల్లా పశువైద్యాధికారి డా. శ్రీనివాస్, ఎంపీపీ జయరాములుశెట్టి, వైస్ ఎంపీపీ వీణావతి, శ్రీనివాస్‌రెడ్డి, లక్ష్మన్న, మండ్ల చిన్నయ్య, మహేశ్వర్‌రెడ్డి, కిరణ్‌ప్రకాష్‌రెడ్డి, దండు అయ్యన్న, డా.శంకర్ పాల్గొన్నారు.

మక్తల్: మున్సిపాలిటీ పరిధిలోని ఎల్‌బీనగర్ కాలనీలో 16 వవార్డులో ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి రూ. 30 లక్షలు నిధులు మంజూరుచేయడంతో ఎమ్మెల్యే ఆదేశాలమేరకు బుధవారం సీసీరోడ్డు పనులను బీఆర్‌ఎస్ సభ్యులు కో–ఆప్షన్ సభ్యుడు శంశోద్దీన్, ఎండీ సలాం ప్రారంభించారు.

మాగనూర్: మండలంలోని నేరడగం గేట్‌నుంచి బైరంపల్లికి ఎస్‌డీఫ్ స్పెషల్ ఫండ్స్‌తో రూ. 65 లక్షలతో రోడ్డు పనులకు బుధవారం ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి భూమిపూజచేసి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి గ్రామంలో నిధులు కేటాయించి సీసీరోడ్లు, మురుగు కాల్వల నిర్మాణంతోపాటు వివిధసంక్షేమ పథకాలు ఇంటింటికీ చేరుతున్నాయన్నారు. గ్రామాల అభివృద్ధికి అందరూ కలికట్టుగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సర్పంచ్ మంజుల, జెడ్పీటీసీ వెంకటయ్య, ఎంపీటీసీ ఎల్లారెడ్డి, సర్పంచ్ అశోక్‌గౌడ్, పంచాయతీ రాజ్ ఏఈ, మధుసూదన్‌రెడ్డి, రాఘవేంద్ర, ఈశ్వర్ యాదవ్, శేఖర్‌రెడ్డి, సైదేష్ తదితరులు పాల్గొన్నారు.

సమన్వయంతో సమగ్రాభివృద్ధి సాధ్యం



సూపరింటెండెంట్‌ను సన్మానిస్తున్న డీఈఓ

నారాయణపేట రూరల్: ఉపాధ్యాయులు, కార్యాలయ సిబ్బంది మధ్య సమన్వయం చేస్తూ వారి అవసరాలను తీరుస్తూ విద్యారంగంలో సమగ్ర అభివృద్ధికి కృషిచేయాలని డీఈఓ రవీందర్ అన్నారు. నూతన సూపరింటెండెంట్‌గా విధుల్లో చేరిన నర్సింహారెడ్డిని బుధవారం సాయంత్రం కార్యాలయంలో శాలువాతో సన్మానించి మిఠాయిలు తినిపించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. అందరికి అందుబాటులో ఉండి ఎలాంటి ఫైల్స్‌పెండింగ్ లేకుండా సమయానికి పూర్తిచేయాలన్నారు. అదేవిధంగా తపస్ ఆధ్వర్యంలో సూపరింటెండెంట్‌ను శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో శేర్‌కృష్ణారెడ్డి, నర్సింహ, గుంపుబాలరాజు, దూసాసీతారాములు, శ్రీనివాస్‌రెడ్డి, రవికుమార్, శ్రీనివాస్, ఉదయభాను, శ్రీకాంత్, సెక్టోరియల్ అధికారులు పద్మనళిని, శ్రీనివాస్, నాగార్జున్‌రెడ్డి, నార్థన్‌రెడ్డి, లక్ష్మారెడ్డి, రఘువీర్ పాల్గొన్నారు.

పశువులకు గాలికుంటు నివారణ టీకాలు



గాలికుంటు నివారణ టీకాన్ని ప్రారంభిస్తున్న నర్సింహులు

మాగనూర్: మండల పరిధిలోని వడ్వాట్‌లో నిర్వహిస్తున్న గాలికుంటు నివారణ టీకాల కార్యక్రమాన్ని బుధవారం సర్పంచ్ నర్సింహులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మారుతున్న కాలనుగుణంగా పశువులకు వివిధరోగాలు ప్రబలుతున్న నేపథ్యంలో ముందుజాగ్రత్త చర్యగా గాలికుంటు నివారణ టీకాలు వేస్తున్నట్లు తెలిపారు. గ్రామాల్లో పశువుల కాపరులు వారి పశువులకు తప్పకుండా టీకాలు వేయించుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సుదర్శన్‌గౌడ్, సిబ్బంది వినయ్‌కుమార్, యశోద, లక్ష్మి, నాగప్ప తదితరులు పాల్గొన్నారు.

నర్వ: పశువులకాపరులు గాలికుంటు నివారణ టీకాలను సద్వినియోగం చేసుకోవాలని మండల పశువైద్యాధికారి అశోక్ అన్నారు. గురువారం బెక్కర్‌పల్లి, రాజుపల్లి, లంకాల గ్రామాల్లో పశువులకు గాలికుంటు నివారణ టీకాలను వేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. కాపరులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని టీకాలు వేయించాలన్నారు.

కోస్గి: పశువుల కాపరులు గాలికుంటు వ్యాధి నివారణ సద్వినియోగం చేసుకోవాలని పశువైద్యాధికారిణి విజయలక్ష్మీ సూచించారు. ఈ మేరకు బుధవారం మండల పరిధిలోని కడంపల్లి, గుండుమాల్ గ్రామాల్లో గాలికుంటు నివారణ టీకాల పంపిణీ కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించి మాట్లాడారు.. ఈ నెల 25 వరకు గ్రామాల్లో నిర్వహిస్తున్న ఉచిత పశువైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకొని తమ పశువులకు విధిగా టీకాలు వేయించాలన్నారు. ఇందులో పశువైద్య సిబ్బంది, గోపాలమిత్రలు, రైతులు పాల్గొన్నారు.

ఈ బాధలు ఇంకెన్నాళ్లు?



గదిలో కిక్కిరిసి ఉన్న విద్యార్థినుల సామగ్రి

- కస్తుర్బాలో విద్యార్థినుల అవస్థలు
- ముందుకు సాగని భవననిర్మాణ పనులు



గోడలపై ఆరేసిన దుస్తులు

మరికల్: ధన్వాడ కస్తుర్బాలో కొనసాగుతున్న మరికల్ కస్తుర్బాపాఠశాల విద్యార్థినుల కష్టాలు అంతా ఇంతా కాదు. వారికి సరిపడే గదులు లేక పాఠాలు విన్నగదిలోనే రాత్రికి నిద్రించాల్సిన దౌర్భాగ్య పరిస్థితి. అంతేకాదు ఉతికిన దుస్తులను ఆరాబెట్టుకోవడంకోసం స్థలం లేక బెంచీలు, గోడలపై ఆరాబెట్టుకుంటున్నారు. మండలంలోని పస్పుల వద్ద నిర్మిస్తున్న కస్తుర్బా భవన పనులు త్వరగా పూర్తి కావడం లేదు. వచ్చే విద్యాసంవత్సరంలోనైనా కొత్త భవనంలోకి విద్యార్థినులు వచ్చే అవకాశాలు కన్పించడం లేదు. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి భవన పనులు వేగవంతంగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని విద్యార్థినుల తల్లిదండ్రులు కొరుతున్న ఫలితం కన్పించడం లేదు.

సైబర్ నేరాలపై అవగాహన



మాగనూర్: స్థానిక పోలీస్‌స్టేషన్ అవరణలో సైబర్ నేరాలపై బుధవారం ఎస్‌ఐ మల్లేష్ ప్రజలకు అవగహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రస్తుతంసైబర్ నేరగాళ్లు పలు రకాలుగా ప్రజలను మోసం చేస్తున్నారన్నారు. అన్‌లైన్‌లోన్, లక్కీడ్రాలు తగిలయంటూ మోసపురిత మేసేజ్‌లు, కాల్స్ వస్తుంటాయని, అటువంటివాటితో జాగ్రత్తలు వహించడంతోపాటు స్థానికంగా ఉన్న పోలీస్ వారికి డయాల్100 ద్వారా సమాచారం అందించాలని తెలిపారు. ఒకవేళ మోసాలకు గురైతే వెంటనే 1098కు చేరవేయాలని, వారిని గుర్తించి డబ్బులు తిరిగి ఇప్పిస్తామన్నారు. కార్యక్రమంలో ఏఎస్‌ఐ మన్నన్, హెడ్‌కానిస్టేబుల్ ఉమేష్‌గౌడ్, రాజశేఖర్‌రెడ్డి, రామేష్‌రావు పాల్గొన్నారు.

దాడులపై ప్లకార్డులతో నిరసన



మరికల్: దేశంలో హిందువులపై జరుగుతున్న దాడులపై విశ్వహిందు పరిషత్, భజరంగ్‌దళ్ ఆధ్వర్యంలో బుధవారం ప్లకార్డులతో నిరసన చేశారు. పశ్చిమబెంగాల్, హర్యానలో హిందువులపై జరుగుతున్న దాడులపై అక్కడి ప్రభుత్వాలు స్పందించి నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని అధ్యక్షుడు రాజు డిమాండ్ చేశారు.ఇలాంటి ఘటనలు మరోసారి పునవృతమైతే ఆందోళన తీవ్రతరం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నరేష్, అంజప్ప, చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

పల్లెదవాఖానాను సందర్శించిన జిల్లా అధికారి



వ్యాధులపై అవగాహన కల్పిస్తున్న వైద్యసిబ్బంది

ఊట్కూర్: మండలంలోని పగిడిమారిలోని పల్లెదవాఖానాను బుధవారం పీఓ ఎన్‌సీడీ జిల్లా అధికారి డాక్టర్ సౌభాగ్యలక్ష్మి సందర్శించారు. అనంతరం దవాఖానలో రికార్డులను తనిఖీచేశారు. అనంతరం గ్రామంలో వైద్యసిబ్బంది సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు. ఇళ్ల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. కంటివ్యాధులు వ్యాపిస్తున్నాయని జాగ్రత్తగా ఉండాలని, వ్యాధివచ్చినవారు కంటి అద్దాలని తప్పకపెట్టుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ షహనాబేగం, కార్యదర్శి నాగిరెడ్డి, అంగన్‌వాడీ టీచర్లు విజయలక్ష్మి, రేణుక వైద్యసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బస్సు సౌకర్యం కల్పించాలని వినతి



డిపో మేనేజర్‌కు వినతిపత్రం అందిస్తున్న నాయకులు

ఊట్కూర్: పెద్దపోర్ల గ్రామానికి బస్సుసౌకర్యం కల్పించాలని పీడీఎస్‌యూ జిల్లా ఉపాధ్యక్షుడు హన్మంతు కోరారు. బుధవారం స్థానిక ఆర్టీసీ డిపోమేనేజర్ వి. లక్ష్మీ సుధాకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామం నుంచి సుమారు వందమంది విద్యార్థులు పట్టణాల్లో ఉన్నత చదువులు చదివేందుకు వెళ్తుంటారని తెలిపారు. గ్రామానికి బస్సుసౌకర్యం లేకపోవడంతో గేట్‌వరకు 4 కి.మీ నడిచి వెళ్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. అధికారులు స్పందించి గ్రామానికి బస్సుసౌకర్యం కల్పించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు శేఖర్, బాలు, రఘు, శివ, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

దాసర్‌దొడ్డిని సందర్శించిన సీపీఐ జాతీయ నేత



చిన్నదాసరినాగమ్మ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న సీపీఐ నేతలు

మక్తల్: మండలంలోని దాసర్‌దొడ్డిలో సీపీఐ జిల్లా కార్యదర్శి కొండన్న తల్లిచిన్న దాసరి నాగమ్మ ఇటీవల మృతిచెందడంతో బుధవారం గ్రామానికి రాష్ట్ర కార్యదర్శి బాలనర్సింహ, రాష్ట్ర సీపీఐ సభ్యులు టీవీ మోహన్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి బాలకిషన్ గ్రామానికి చేరుకుని కొండన్నను పరామర్శించారు. అనంతరం చిన్న దాసరి నాగమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

అకాల వర్షాలతో కంది రైతులకు నష్టం



కండెన్‌పల్లిలో ఎండుతెగులు సోకిన కందిపంట

దామరగిద్ద: మండలంలో గతవారంరోజుల క్రితం కురిసిన ఎడతెరిపిలేని వర్షాలకు పలు పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయి. మండలంలో అధికంగా సాగుచేసిన కందిపంట వందల ఎకరాల్లో దెబ్బతిన్నట్లు వ్యవసాయ అధికారులు అంచనా వేస్తున్నారు. మండలంలోని కండెన్‌పల్లి, దామరగిద్ద, వత్తుగుండ్ల, ఉల్లిగుండం, పిడెంపల్లి, లింగారెడ్డిపల్లి గ్రామాల్లో కందిపంట ఎండుతెగులు సోకిపూర్తిగా పంటనష్టమైయ్యాయి. ప్రభుత్వం నష్టపోయిన రైతులకు పరిహారం అందించాలని కోరుతున్నారు.

పుట్టిన బిడ్డకు తల్లిపాలు తాగించాలి



తల్లిపాల విశిష్టతపై అవగాహన కల్పిస్తున్న వైద్యసిబ్బంది

నర్వ: పుట్టిన వెంటనే బిడ్డకు తల్లి ముర్రుపాలు తాగించాలని అంగన్‌వాడీ, వైద్య సిబ్బంది అన్నారు. తల్లిపాల వారోత్సవాలలో భాగంగా బుధవారం రాయికోడ్, ఉందేకోడ్ గ్రామాల్లో తల్లిపాల వారోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గర్బిణి, బాలింతలకు తల్లిపాల ఆవశ్యకతపై అవగాహన కల్పించారు. పిల్లలు పుట్టిన గంటలోపు ముర్రపాలు పట్టించాలన్నారు. వాటిలో వ్యాధి నిరోధకశక్తి అధికంగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ, ఆశా, ఏఎన్‌ఎంలు తదితరులు పాల్గొన్నారు.

మక్తల్: ప్రపంచ తల్లిపాలదినోత్సవాన్ని పురస్కరించుకుని వారోత్సవాలను నిర్వహిస్తున్నట్లు సూపర్‌వైజర్ మల్లేశ్వరి తెలిపారు. బుధవారం మండలంలోని సంగంబండలో మహిళలకు, బాలింతలకు తల్లిపాల విశిష్టతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నవజాత శిశువులకు అవసరమైన పోషకాలను ఇవ్వడానికి తల్లిపాలు ఉత్తమ మార్గమన్నారు. కార్యక్రమంలో డాక్టర్ మల్లికార్జున్, సర్పంచు రాజు, ఎంపీటీసీ బాల్‌రాంరెడ్డి, తిమ్మప్ప, ఏఎస్‌ఎం సుజాత అంగన్‌వాడీ టీచరు లక్ష్మి, అంజమ్మ, సుభాషిణి పాల్గొన్నారు.

లయన్స్‌క్లబ్ నూతన కమిటీ ఎన్నిక



సభ్యుల ప్రమాణ స్వీకారంలో పాల్గొన్న నాయకులు

ఊట్కూర్: మానవ సేవయే.. మాధవ సేవ అని లయన్స్ డిస్ట్రిక్ గవర్నర్ హరినారాయణ్ బట్టడ్ అన్నారు. మంగళవారం రాత్రి లయన్స్‌క్లబ్ నూతన కమిటీని ఎన్నుకున్నారు. రెండోసారి అధ్యక్షుడిగా డాక్టర్ ఎల్కోటి జనార్దన్, ప్రధాన కార్యదర్శి హన్మంతు, కో–శాధికారి శంకర్, ఉపాధ్యక్షుడు వంశీ నచికేత్‌రెడ్డిని ఎన్నుకున్నారు. నూతన కమిటీసభ్యులు ప్రమాణస్వీకారం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మారుమూల గ్రామాల్లో సైతం విద్య, వైద్యం తదితర సేవా కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. అత్యవస పరిస్థితుల్లో సేవలు అందించేందుకు లయన్స్‌క్లబ్ వారు ముందుంటారన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ సూర్యప్రకాశ్‌రెడ్డి, హన్మంత్‌రావు, క్లబ్ అధ్యక్షుడు అంబాదాస్, రిజినల్ చైర్మన్ రమేశ్‌రావు, ఆత్మారాం, రమేశ్, జయప్రకాశ్‌రెడ్డి, వసంత్, విజయకుమార్, నర్సింహారాజు, రఘువీర్ తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని నిరసన



చెవిలోపువ్వు పెట్టుకుని నిరసన వ్యక్తం చేస్తున్న కార్మికులు

ధన్వాడ: పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ బుధవారం చెవిలో పూలుపెట్టుకొని నిరసన చేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి బాల్‌రాం మాట్లాడుతూ.. కనీసవేతనం 11వ పీఆర్సీ ప్రకారం రూ.19వేలు అందజేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బాలకృష్ణ, లక్ష్మణ్, బాలయ్య, ఇమ్రాన్, బాలు, పల్లవి, బాలమ్మ, తిరుమలమ్మ, జయమ్మ, సునీత ఆంజనేయులు పాల్గొన్నారు.

సమస్యల వలయంలో రాజీవ్‌గృహకల్ప

- కనీసవసతులకు నోచుకోని వైనం
- వీధిలైట్లు లేక అంధకారం
- డ్రైయినేజీలు లేక అవస్థలు
- పట్టించుకోని అధికారులు, ప్రజాప్రతినిధులు



రాజీవ్ గృహ కల్ప సముదాయంలో పేరుకుపోయిన చెత్తచెదారం



ఇళ్లమధ్యనే నిలిచిపోయిన మురుగు

నారాయణపేట టౌన్: పట్టణంలోని ఏడోవార్డు పరిధిలో ఉన్న రాజీవ్ గృహకల్ప కాలనీకి కనీస వసతలు కల్పించకపోవడంతో సమస్యగా మారింది. పట్టణానికి 3 కిలో మీటర్ల దూరంగా ఉన్న రాజీవ్ గృహకల్ప సముదాయాన్ని ఎవరూ పట్టించుకోవడం లేదని కాలనీవాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. 2006లో రూ.4 కోట్ల వ్యయంలో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వహయాంలో రాజీవ్‌గృహకల్ప నిర్మించారు. 18బ్లాక్‌లలో దాదాపు 50కి పైగా కుటుంబాలు నివాసం ఉంటున్నారు. కానీ ఎలాంటి సౌకర్యాలు లేక ఇబ్బందులు పడుతూ జీవనం గడుపుతున్నారు. చాలా సంవత్సరాల నుంచి డ్రైయినేజీలు నిర్మాణం చేపట్టకపోవడంతో ప్రతిఏటా వర్షాకాలంలో ఇళ్లముందే మురుగునిలిచి ఎవరూ పట్టించుకోవడం లేదని ఆరోపిస్తున్నారు. కాలనీలో వీధిలైట్లు లేకపోవడంతో రాత్రివేళ గుంతలు కనిపించకపోవడంతో ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని వాపోతున్నారు. ఇన్ని సమస్యలు ఉన్న అధికారులు పట్టించుకోవడం లేదని రాజీవ్ గృహకల్ప కాలనీవాసులు ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి సమస్యలు తీర్చాలని కాలనీవాసులు కోరుతున్నారు.

సమస్య పరిష్కరించాలి..



డ్రైయినేజీలు, రోడ్లు, వీధిలైట్లు వంటి కనీస వసతులు లేక ఇబ్బందులు తప్పడం లేదు. వర్షాలకు రోడ్లన్నీ బురదమయంగా మారి ఇబ్బందులు పడుతున్నాం. అధికారులు స్పందించి వెంటనే సమస్య పరిష్కరించాలి.

– రత్నమ్మ, రాజీవ్ గృహకల్ప కాలనీ, నారాయణపేట

చర్యలు తీసుకుంటాం..

రాజీవ్‌గృహకల్ప సముదాయంలో సమస్యలు దశలవారీగా పరిష్కరించేలా కృషిచేస్తాం. వీధిలైట్లు, డ్రైయినేజీలు వంటి గుర్తించి ఎలాంటి సమస్యలు రాకుండా తగిన జాగ్రత్తలు తీసుకుంటాం

– సునీత, మున్సిపల్ కమిషనర్, నారాయణపేట



బురదమయంగా మారిన మట్టి రోడ్డు



అపార్ట్‌మెంట్‌కు పాకిన తీగజాతి మొక్క



వీధిలైటు లేని కరెంట్ స్తంభం